# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక




## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 337 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | 25-1-2025 | వెల : .రూ. 5.00

## ట్రంప్ దూకుడుపై తొలిదెబ్బ

- ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం
- జన్మతః పౌరసత్వం రద్దును అడ్డుకున్న కోర్టు

**వాషింగ్టన్,**
అమెరికా అధ్యక్షుడిగా ఇటీవలే ప్రమాణం స్వీకారం చేసిన డొనాల్డ్ ట్రంప్ నిర్ణయానికి తొలిదెబ్బ తగిలింది. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా వచ్చే పౌరసత్వ హక్కును ట్రంప్ రద్దు చేసిన విషయం తెలిసిందే. దీనిపై అమెరికాలో సియాటిల్ ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం -మిగతా 2 లో




## తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి



### తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళిక

- మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించాం
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వండి
- కేంద్రమంత్రి ఖట్టర్‌తో సమీక్షలో సీఎం రేవంత్ విజ్ఞప్తి

**హైదరాబాద్,24 జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో ఎనిమిది శాతం ప్రజలు తెలంగాణలో -మిగతా 2 లో



## తెలంగాణ లో ముగిసిన గ్రామ సభలు

- నాలుగు పథకాల ప్రారంభానికి సిద్ధం
- రైతుభరోసాకు నిధులు సమికరణ

**హైదరాబాద్,24 జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 16,348 గ్రామ/వార్డు సభలు పూర్తయ్యాయని ప్రభుత్వం ప్రకటించింది. గత నాలుగు రోజులుగా జరిగిన గ్రామ/ వార్డు సభలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ప్రభుత్వం ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించి తమ దరఖాస్తులు అందచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు -మిగతా 2 లో



## దేశవ్యాప్తంగా పేదలకు కోటి ఇండ్ల నిర్మాణం

- తెలంగాణకు అదనంగా ఇవ్వడానికి సిద్ధం
- కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ వెల్లడి
- అభివృద్ధి తప్ప రాజకీయం లేదన్న బండి

**కరీంనగర్,24 జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఈ ఏడాది దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మించబోతున్నట్లు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ అన్నారు. తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. కరీంనగర్ డంప్ యార్డ్‌ను -మిగతా 2 లో



## బడ్జెట్‌కు చకచకా ఏర్పాటు


- హల్వా వేడుకల్లో పాల్గొన్న నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,**
ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బ్జడెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను నార్త్ బ్లాక్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. -మిగతా 2 లో

## పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందేమి లేదు

- అప్పులకుప్పకు వడ్డీలు కట్టలేక పోతున్నాం
- దావోస్‌లో తెలంగాణకు భారీగా పెట్టుబడులు
- పటాన్‌చెరు కాంగ్రెస్ వ్యవహారంపై విచారణ
- మిడియా సమావేశంలో పిసీసీ చీఫ్ మహేశ్ కుమార్

**హైదరాబాద్,**
భారాస గత పదేళ్లలో రాష్ట్రాక్రి చేసిందేమీ లేదని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. భారాస





ప్రభుత్వం తెచ్చిన పెట్టుబడులూ పెద్దగా ఏమీ లేవని చెప్పారు. ప్రతిపక్షాలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన -మిగతా 2 లో



## మెగా కృష్ణారెడ్డి కోసం దావోస్ వెళ్లాలా ?

- గోదావరి జలాలు తరలిస్తుంటే ఏం చేస్తున్నారు
- బాబుకు రేవంత్ గురు దక్షిణ చెల్లిస్తున్నారా
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,24 జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మెగా కృష్ణారెడ్డి కంపెనీతో ఒప్పందానికి దావోస్ వెళ్ళాలా... అంటూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ -మిగతా 2 లో

## మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

- కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
- సిరిసిల్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల,**
కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మళ్లీ ఎన్నికలు రాగానే ప్రజలు తగిన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, సిఎంగా కెసిఆర్ ఉంటారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల -మిగతా 2 లో



# 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

(మొదటి తరువాయి)

ఉన్నారని సీఎం తెలిపారు. పీఏఎంవై (యూ)తోపాటు పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖల పనితీరుపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. బేగంపేటలోని హోటల్ ఐటీసీ కాకతీయలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ తో అర్బన్ అండ్ పవన్ సెక్టర్‌పై జరిగిన సమీక్షా సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపర్యటనలో ఉన్న కేంద్రమంత్రి ఖట్టర్ ఉదయం కరీంనగర్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ చేరుకుని సిఎంతో సమీక్షించారు. పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టవిటీ తక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించామని మనోహర్‌లాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కారిడార్ -4: నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్-5: రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్-6: ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్-7: మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్-8: ఎల్ బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్- 9: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని వివరించారు. మొదటి అయిదు కారిడార్ల (76.4 కిమి) కోసం డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తెచ్చారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సీఎస్ఎంపీని గుర్తించి నిధులు సమకూర్చాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్‌ను నోటిఫై చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. వరంగల్‌లో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యూజీడీ) పథకాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు

# దేశవ్యాప్తంగా పేదలకు కోటి ఇండ్ల నిర్మాణం

(మొదటి తరువాయి)

ఎత్తేస్తాం. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్రమే మంజూరు చేస్తుందని అన్నారు. . విద్యుత్ విషయంలోనూ తెలంగాణకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నా' అని కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ శు క్రవారం శంకుస్థాపనలు, ప్రారంభాలు చేశారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో కరీంనగర్‌కు చేరుకున్న ఖట్టర్‌కు కేంద్రమంత్రి బండి సంజయ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమంత్రి శంకుస్థాపనలు చేశారు. కరీంనగర్ లో 24 గంటల తాగునీరు, మల్టీ పర్పస్ పార్క్‌ను కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, బండి సంజయ్ కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభలో కేంద్రమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండిసంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో తనకు ఎలాంటి విభేధాలు లేవని అన్నారు. గంగుల కమలాకర్‌తోనే కొద్దిగా గ్యాప్ ఉందని త్వరలో అదికూడా సెట్ అయిపోతుందన్నారు. కరీంనగర్‌ను అభివృద్ధి చేయడమే తనకు తెలుసన్నారు. జిల్లా అభివృద్ధి కోసం రాజకీయాలలకు అతీతంగా కలిసి పనిచేయాలని కోరుతున్నామన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నానన్నారు. కరీంనగర్‌లో నాలుగు వేల ఇండ్లకు నిరంతరాయంగా 24 గంటల పాటు నీళ్లు సరఫరాల అవుతాయన్నారు. పేదరికం నుంచి హర్యానా సీఎంగా, కేంద్రమంత్రిగా ఎదిగిన మనోహర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం ఎంతో గర్వకారణమన్నారు. కరీంనగర్‌లో డంప్ యార్డ్‌తో ప్రజలు అల్లాడిపోతున్నారని.. డంపింగ్ యార్డు సమస్య నుంచి కరీంనగర్ ప్రజలకు విముక్తి కల్పిస్తామన్నారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే కొట్లాడి సాధించినట్లు తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాదం స్కీంలో చేరుస్తున్నామని తెలిపారు. అలాగే కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్‌లో చేరుస్తామన్నారు. సిరిసిల్ల, వంగర ప్రాంతాల్లో నవోదయ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఈఎస్ఐ ఆస్పత్రిని కూడా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం 10 ఏళ్లలో తెలంగాణకు 12 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, రోడ్ల కోసమే లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జాతీయ రహదారులను అభివృద్ధి చేశామని బండి సంజయ్ వెల్లడించారు.

# పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందేమి లేదు

(మొదటి తరువాయి)

మాట్లాడారు. 'దావోస్‌లో ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే పెట్టుబడిదారులకు నమ్మకం కుదిరింది. తెలంగాణ పెవిలియన్ రద్దీగా మారింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకొచ్చాయి. మమ్మల్ని విమర్శించే ప్రతిపక్షాలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. ప్రజలను మభ్యపెట్టడం.. ఆచరణ సాధ్యంకాని హామీలివ్వడమే భారాస పని. గత ప్రభుత్వ పాలనతో నెలకు రూ.ఆరున్నర వేల కోట్ల వడ్డీ కడుతున్నాం. మంచి పనులు జరుగుతున్నప్పుడు ప్రశంసించడం నేర్చుకోండి. తాజాగా రాష్ట్రానికి రానున్న పెట్టుబడులతో 50వేల నుంచి 75 వేల ఉద్యోగాలు లభించే అవకాశముంది' అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఏ పార్టీ వాళ్ళు అని తాము చూడడం లేదని.. పెద్దవాళ్ళకి పథకాలు ఇస్తున్నామని వెల్లడించారు. పెట్టుబడి పెట్టడానికి అనేక కంపెనీలు వస్తాయని.. అందులో మేఘా కృష్ణారెడ్డి కంపెనీ ఒకటన్నారు. పెట్టుబడులపై ఎప్పుడంటే అప్పుడు చర్చకు సిద్ధం అంటూ మాజీ మంత్రి కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. సీఎం దావోస్ పర్యటన తెలంగాణకు ధమాకా అన్నారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణలో ఒక చరిత్ర నెలకొందన్నారు. కాంగ్రెస్ ఉంటేనే పెట్టుబడులు వస్తాయని మరోసారి నిరూపితమైందని తెలిపారు. విదేశీ పెట్టుబడిదారులకు కాంగ్రెస్‌పై నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ జవాబుదారీతనంపై పెట్టుబడిదారులకు నమ్మకం ఉందన్నారు. రైజింగ్ 2050 నినాదం గేమ్ చెంజర్‌గా మారిందన్నారు. తనకి తాను సుపర్ స్టార్‌గా చెప్పుకునే కేటీఆర్ పదేండ్లలో ఎన్ని పెట్టుబడులు తెచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల కాలంలో 27 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు తెచ్చారని అన్నారు. కేసీఆర్‌కు విజన్ లేకపోవడం వల్లే రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఇకపోతే కేసీఆర్ ఫోటోను పెట్టుకుంటా.. నాకు ఇష్టమైతేనే రేవంత్ రెడ్డి ఫోటో పెడతా ' అంటూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సీరియస్ అయ్యారు. గూడెం మహిపాల్ రెడ్డి మాటలను తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కమిటీ రిపోర్ట్ ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కొంత సమస్య ఉందని.. కమిటీ వేశామని.. కమిటీ అన్ని విషయాలపై అధ్యయనం చేస్తుందని పీసీసీ చీఫ్ చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్న అంశంపై కూడా కమిటీ అధ్యయనం చేస్తుందని చెప్పారు. పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గతంలో ఎమ్మెల్యేల ద్వారానే లబ్దిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో పాత కొత్త ఇబ్బందులు ఉన్నాయన్నారు.

## బడ్జెట్‌కు చకచకా ఏర్పాటు

(మొదటి తరువాయి)

ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బడ్జెట్ తయారీ పక్రియలో పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి హల్వాను నిర్మలా సీతరామన్ స్వయంగా పంచిపెట్టారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి, ఉన్నతాధికారులు తుహిన్‌కాంత్ పాండే, అజయ్ సేథ్ తదితరులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా ఎనిమిదోసారి. ఓ వైపు జీడీపీ వృద్ధి మందగించిన వేళ (6.4 శాతం నమోదు కావొచ్చని అంచనా) 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆమె బడ్జెట్ ప్రతిపాదించనున్నారు. ఈ సారి కూడా డిజిటల్ రూపంలోనే బ్జడెట్ ప్రవేశపెట్టనున్నారు. గడిచిన నాలుగు బడ్జెట్లుగా ఇదే పద్ధతిని అనురిస్తున్నారు. బ్జడెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది - పార్లమెంట్‌లో దానిని ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే దాదాపు మరో వారం రోజుల పాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బ్జడెట్లోని ముద్రణ పక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్-ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

## మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

(మొదటి తరువాయి)

ఎంఎల్ఏ కెటిఆర్ అన్నారు. సిరిసిల్లలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో స్థానిక తెలంగాణ భవన్‌లో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ..పదవీకాలం పూర్తయిన మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. బిఆర్ఎస్‌కు పోయింది అధికారమే కానీ ప్రజల అభిమానం కాదని, మనలోని పోరాట పటిమ దూరం కాలేదని అన్నారు. కాంగ్రెస్‌తో బిఆర్ఎస్‌ను ప్రజలు పోల్చుకుని చూస్తున్నారని, గత పాలనలో ప్రజలు ఒక్కరోజు కూడా కష్టాలు పడలేదన్నారు. కాంగ్రెస్ అబద్ధసే హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు కాంగ్రెస్‌పై తిరుగబడుతున్నారని అన్నారు. ప్రజాపాలనలో గత సంవత్సరం డిసెంబర్ నెలలో కోటి ఆరు లక్షల మంది దగ్గర దరఖాస్తులు తీసుకోగా, వాటిని బుట్టదాఖలు చేసి మళ్లీ దరఖాస్తులు కోరడంతో కేవలం జిరాక్స్ సెంటర్ల వారు మాత్రమే బాగుపడుతున్నారని వ్యాఖ్యానించారు. గ్రామసభల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరు వల్ల ప్రజలు అధికారులపై తిరగపడుతున్నారని, దీనివల్ల అధికారులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నదన్నారు. గ్రామ సభలకు కాంగ్రెస్ మంత్రులు, శాసనసభ్యులు ఎందుకు హాజరవడం లేదని నిలదీశారు. సోషల్ మీడియాపై కేసులు పెట్టడం, జైళ్లకు పంపడంపై దృష్టి తగ్గించి పాలనపై దృష్టి సారించాలని రేవంత్ సర్కార్‌కు హితవు పలికారు. ప్రభుత్వ ఏడాది పాలనలో రూ. లక్షా 40 వేల కోట్లు అప్పులు తెచ్చారన్నారు.

# ట్రంప్ దూకుడుపై తొలిదెబ్బ

(మొదటి తరువాయి)

తీసుకుంది. ఆ రద్దు ఆదేశాలను న్యాయమూర్తి అడ్డుకున్నారు. ఆ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయం రాజ్యంగ విరుద్ధమని పేర్కొన్నారు. జనవరి 20న యూఎస్ అధ్యక్షుడిగా ప్రమాణం స్వీకారం చేసిన వెంటనే ట్రంప్ పలు కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. పారిస్ ఒప్పందంతో పాటు డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదొలగడం, ప్రభుత్వ ఉద్యోగుల ఇంటి నుంచి పని విధానాన్ని రద్దు చేయడం, ప్రభుత్వ నియామకాలపై నిషేధం, క్యాపిటల్ హిల్‌పై దాడిచేసిన వారికి క్షమాభిక్ష పెట్టడం, వలస వచ్చిన వారి పిల్లలకు జన్మతః వచ్చే పౌరసత్వ రద్దు నిర్ణయం ఉన్నాయి. దీంతో ట్రంప్ నిర్ణయంపై డెమెక్రాట్‌ల నేతృత్వంలోని వాషింగ్టన్, అరిజోనా, ఇల్లినాయిస్, ఓరేగాన్ రాష్ట్రాలు కోర్టును సియాటిల్ ఫెడరల్ కోర్టును ఆశ్రయించాయి. అమెరికా రాజ్యాంగం 14వ సవరణ ప్రకారం.. పౌరసత్వ చట్టం నిబంధనలకు ట్రంప్ ఆదేశాలు వ్యతిరేకమని వాదించాయి. అమెరికాలో పుట్టిన ఎవరికైనా పౌరసత్వం లభిస్తుందని న్యాయవాదులు వాదించారు. దీంతో సియాటిల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ జాన్ కాఫ్నర్.. జన్మతః పౌరసత్వ రద్దు కార్యనిర్వాహక ఆదేశాలను తాత్కాలికంగా నిలుపుదల వేస్తూ తీర్పు ఇచ్చారు. ఇక పౌరసత్వ రద్దుకు సంబంధించి ఇప్పటికే 22 రాష్ట్రాలు, పలు పౌరసంఘాలు కోర్టుల్లో పలు దావాలు వేశాయి.

# తెలంగాణ లో ముగిసిన గ్రామ సభలు

(మొదటి తరువాయి)

రోజులుగా గ్రామ సభలు 12,861, వార్డు సభలు 3,487 మొత్తం 16,348 నిర్వహించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ గ్రామ సభలలో పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు. ఇకపోతే రైతు భరోసా లెక్క తేలింది. రాష్ట్రవ్యాప్తంగా సాగుకు యోగ్యమైన భూములు 1.49 కోట్ల ఎకరాలు ఉన్నట్టు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. వీటికి సీజన్?కు ఎకరాకు రూ.6 వేల చొప్పున రైతు భరోసా ఇచ్చేందుకు మొత్తం రూ.8,900 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఈ మేరకు నిధులు విడుదల చేయాలని ఆర్థిక శాఖకు ఇప్పటికే ఆదేశాలు వెళ్లినట్టు తెలిసింది. రైతు భరోసా కోసం ప్రభుత్వం నిధులు రెడీ చేసుకున్నది. ఇప్పటికే రూ.10 వేల కోట్ల మేర సేకరించింది. ఇందులో రైతు భరోసాకు అవసరమైన రూ.8,900 కోట్లు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ త్వరలోనే ఉత్తర్వులు ఇవ్వనున్నట్టు తెలిసింది. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే ఏకకాలంలో కాకుండా ఎప్పటిలాగే విడతల వారీగా రైతు భరోసాను ప్రభుత్వం జమ చేయనుంది. ఎకరాకు రూ.6 వేల చొప్పున కోటి 49 లక్షల ఎకరాలకు ఇస్తే రూ.8,900 కోట్లు అవుతున్నది. గతంతో పోలిస్తే ఇది దాదాపు రూ.1,500 కోట్లు ఎక్కువ. ఏయే గ్రామాల్లో సాగుకు యోగ్యంకాని భూముల డిజిటల్ బ్లాకింగ్ పూర్తయిందో, ఆ గ్రామాల్లో ఎకరా వరకు భూములున్న రైతులకు ఈ నెల 26న పెట్టుబడి సాయం అందనుంది. ఇలా విడతల వారీగా పూర్తి స్థాయిలో నిధులను 15 రోజుల్లోగా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. అయితే టీజీబీలో ఏపీజీవీబీ విలీనం నేపథ్యంలో ఆయా బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న రైతులకు పెట్టుబడి సాయం జమ చేస్తే టెక్నికల్?సమస్యలు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం గుర్తించింది. ఒకవేళ ఈ నెల 25 కల్లా ఆ బ్యాంకు నుంచి క్లారిటీ వస్తే ఆ మరుసటి రోజు యథావిధిగా నిధులు జమ చేస్తామని, లేదంటే ఆ ఖాతాదారులకు తర్వాత జమ చేస్తామని ఉన్నతాధికారులు వెల్లడించారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రాళ్లు, రప్పలు, కొండలు, వెంచర్లు, హైవేలు, ఇరిగేషన్, ఇతర ప్రభుత్వ అవసరాల కోసం తీసుకున్న భూముల లెక్క తేల్చారు. ఇలాంటివి 3 లక్షల ఎకరాలకు పైగా ఉన్నట్టు గుర్తించారు. గ్రామ సభలు నిర్వహించి, ఆ భూముల సర్వే నెంబర్లను ఆన్‌లైన్?లో బ్లాక్‌చేస్తున్నారు.

# మెగా కృష్ణారెడ్డి కోసం దావోస్ వెళ్లాలా ?

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు చురకలంటించారు. జూబ్లీహిల్స్‌లో రోడ్డుకు అటు వైపు సీఎం రేవంత్ రెడ్డి ఉంటారని.. ఇటు వైపు మెగా కృష్ణారెడ్డి ఉంటారని వివరించారు. దావోస్ టూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి దారి ఖర్చులు వృధా చేశారని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే హరీష్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకి అన్యాయం జరుగుతుంటే.. రేవంత్ సర్కార్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ నిప్పులు చెరిగారు. ఏపీని ఆపడం చేతకాకుంటే.. అఖిల పక్షాన్ని తీసుకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సూచించారు. ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి.. గురదక్షిణ చెల్లించుకొంటున్నట్లు అనుమానం కలుగుతోందని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకు పోతుంటే.. రేవంత్ రెడ్డి మౌనంగా ఉండడం వెనుక కారణం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు. గోదావరి నీళ్లను పెన్నాకు తీసుకెళ్లేందుకు ఏపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరి నీళ్లను ఏపీకి తీసుకెళ్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది..? బనకచర్ల ఆపాలని ఏపీకి కనీసం లేఖ కూడా రాయలేదు సీఎం రేవంత్ రెడ్డి. నాలుగు ప్రాజెక్టులకు నీళ్ల కేటాయింపులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టులకు అనుమతుల సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బనకచర్లకు నిధుల కోసం చంద్రబాబు కేంద్రానికి లేఖలు రాశారు. చంద్రబాబు లేఖపై కేంద్రంలో దస్త్రం కదులుతోంది. చంద్రబాబు నవంబర్‌లో లేఖ రాస్తే సీఎం రేవంత్ ఏం చేశారు..? బనకచర్లపై ఏపీ ముందుకెళ్తుంటే సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు..? బనకచర్లతో తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుంది. బనకచర్లపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది అని హరీశ్‌రావు మండిపడ్డారు.

## తెలుగు పంచాంగం 25/1/2025,శనివారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 6:04
తిథి:
కృష్ణ పక్ష ఏకాదశి
ప్రారంభం: జనవరి 24 సాయంత్రం 7:45
ముగింపు: జనవరి 25 రాత్రి 9:15
నక్షత్రం:
పుబ్బ
ప్రారంభం: జనవరి 24 రాత్రి 10:25
ముగింపు: జనవరి 25 రాత్రి 11:58
శుభ సమయాలు:
అమృతకాలం: మధ్యాహ్నం 12:05 నుండి 1:40 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 నుండి 12:44 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 9:34 నుండి 10:56 వరకు
యమగండం: మధ్యాహ్నం 1:42 నుండి 3:05 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 6:51 నుండి 7:32 వరకు
సాయంత్రం 4:14 నుండి 4:56 వరకు
వర్జ్యం: రాత్రి 10:25 నుండి 12:05 వరకు
పండితుల సూచన:
శనివారం శని గ్రహానికి సంబంధించి శనిదేవుడి పూజ విశేష ఫలితాలను అందిస్తుంది. శనిదేవుడికి నువ్వుల నూనెతో దీపం వెలిగించడం, హనుమాన్ పూజ, దానధర్మాలు చేస్తే శాంతి, నష్టాలు తగ్గడం జరుగుతుంది.

## గందోత్సవంలో పాల్గొన్న టాస్క్ సీఈవో సుంకి రెడ్డి రాఘువేందర్ రెడ్డి


గంధోత్సవంలో పాల్గొన్న సింగిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ, జనవరి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
వెల్దండ మండల పరిధిలోని బైరాపూర్ గ్రామంలో జరుగుతున్న సైదులు దేవుడు (దర్గా) గందోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టాస్క్ సీఈవో సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలిచే సైదులు దేవుడు (దర్గా) గందోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని, ముస్ముందు ఇలాంటి ఉత్సవాలు ఇంకా ఘనంగా జరపాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా దర్గా గందోత్సవంలో పాల్గొనడం మరిచిపోలేని అనుభూతినిస్తుందని తెలిపారు. సైదులు దేవుని (దర్గా) వద్దకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం ఐక్యత పౌండేషన్ ద్వారా 2.50 లక్షల రూపాయలతో రేకుల షెడ్డు నిర్మాణం చేసినందుకు సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులతో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో పుష్య మాసం శుక్రవారం మైసమ్మ తల్లికి పూజలు

-ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్ కొందూటి నరేందర్


ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ

షాద్ నగర్,24 జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్)
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం 23వ వార్డు లక్ష్మీనరసింహ కాలనీ లో గల శ్రీ మైసమ్మ తల్లి దేవాలయంలో పట్టణ సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం పుష్య మాసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి పూజ కార్యక్రమంలో ముఖ్య అతితులుగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ కొందూటి నరేందర్, కౌన్సిలర్లు, నాయకులు, యూత్ సభ్యులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్ కు భారీ బాణాసంచా కాలుస్తూ యూత్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ప్రతి సంవత్సరం పుష్య మాసంలో అమ్మవారికి నిర్వహించే పూజా కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసినట్లు మలగారి సత్యనారాయణ తెలిపారు. ప్రతి నెల సంకష్ట చతుర్థి పూజా కార్యక్రమాలతో పాటు ప్రతి సంవత్సరం పుష్య మాసంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న పట్టణ సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ ను ప్రత్యేకంగా అభినందించారు. అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగానే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ కైలాస్ నాథ్, ఆర్ విజయ్, శ్రీశైలం, కుమార్, ఆర్ ప్రసాద్, భూషణ్, నరేష్, మల్లేష్, అగ్గనూరు రాజు, వజ్రం, నరసింహ, 28వ వార్డు గాంధీనగర్ కాలనీ స్థానికులు కోటిలింగం గౌడ్, శేరి శ్రీనివాస్ రెడ్డి, ఏ అభిలాష్, పి ప్రవీణ్, పూర్ణచందర్, నాయకులు, యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పారదర్శక పాలన కోసమే ప్రజా పాలన గ్రామసభలు

-పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
-వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి


సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

గోపాలపేట, జనవరి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):
తెలంగాణ రాష్ట్రంలో పారదర్శకవంతమైన ప్రజాపాలనను అందించడమే లక్ష్యంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన గ్రామసభలను గ్రామ గ్రామాన నిర్వహిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గోపాలపేట మండలం ఏదుట్ల గ్రామంలో శుక్రవారం నాడు నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. నేడు నిర్వహించే గ్రామ సభల్లో రేషన్ కార్డుల కోసం, ఇందిరమ్మ ఇండ్ల కోసం వేలాదిగా దరఖాస్తులు వస్తున్నాయని, దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఎవ్వరు కూడా నిరాశ నిస్పృహలకు లోను కావద్దని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వచ్చే అధికారులకు గ్రామస్తులు సహకరించి ప్రభుత్వ పథకాలను లబ్ధి పొందాలని ఆయన సూచించారు.ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని ప్రజలెవరు ఆత్రుత చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో గోపాలపేట, రేవల్లి, ఏదుల, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్కొండ మండలంలో ప్రజా పాలన గ్రామసభలు విజయవంతం

ఉర్కొండ, జనవరి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఉర్కొండ మండల పరిధిలోని జకినాలపల్లి, నర్సంపల్లి, జంగ బోయిన్ పల్లి, బాల్య లోక్య తండా మరియు రేవెల్లి గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అమలుకు గాను అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పథకాలు అమలు చేయడం జరుగుతుందని అధికారులు వివరించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని, రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంతోష్ రావు, తాసిల్దార్ రామకోటి,



వ్యవసాయ అధికారి దీప్తి, డిప్యూటి తాసిల్దార్ శినయ్య, అసిస్టెంట్ ఇంజనీర్లు రోహిత్, మహేందర్, నాగమణి, ఎంపీ ఓ లక్ష్మణ్ నాయక్, ఎం పి ఓ నరసింహ, ఏపీవో రేనమ్మ, భారతమ్మ, టి ఎ లు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా సంఘాల బుక్ కీపర్లు, ఇతర మండల గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ భూములన్నిటికీ రైతు భరోసా

-ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్


కొండమల్లేపల్లిలో గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్, జిల్లా ఉన్నతాధకారులు

కొండ మల్లేపల్లి, జనవరి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డులు అర్హత కల్గిన వారి జాబితా ఆమోదించుట కొరకు గ్రామ సభ నిర్వహణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏఎస్పీ మౌనిక, ఆర్డీవో రమణా రెడ్డి గారితో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేస్తున్న 4 పథకాలు (ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా) విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి అందుతుందని చెప్పారు. గ్రామ సభలు మరియు వార్డు సభలు నిర్వహించబడుతున్నాయి. అక్కడికి వెళ్లి, అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయాలు గ్రామ సభల్లోనే ఎంపిక చేయబడతాయని ఆయన వివరించారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10,000 రూపాయలను 12,000 రూపాయలకు పెంచడం జరిగినట్లు తెలిపారు. ప్రజలు అధైర్యపడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయని ఆయన అన్నారు.


బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి తో కలిసి మాట్లాడిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

## ఆమనగల్లు మున్సిపాలిటిలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం


రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్, పాల్గొన్న తల్లోజు ఆచారి

ఆమనగల్లు, జనవరి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
ఆమనగల్లు మున్సిపాలిటిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి శ్రీకారం చుట్టారు. మొదటి వార్డు చంద్రయన్ పల్లి, రెండోవ వార్డు మూర్తుజా పల్లి, నాల్గోవ జంగారెడ్డి పల్లి, 15వ వార్డు ఉదయ్ నగర్ కాలనీ పరిధిలో స్థానిక నిధుల ద్వారా ఐదు లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు భూమి పూజ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్, స్థానిక కౌన్సిలర్ కృష్ణ నాయక్, ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, కృష్ణ యాదవ్, చెక్కల లక్ష్మన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, కౌన్సిలర్లు గోరటి నరసింహ, రాంరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా బీజెవైఎం కో కన్వీనర్ రవిరాథోడ్, ఆమనగల్లు బీజేపీ పార్టీ అధ్యక్షుడు కెకె, మూర్తుజాపల్లి బూత్ జగన్ రెడ్డి, చంద్రయన్ పల్లి బూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, గోపాల్, లక్ష్మణ్, సజ్య, మల్య, సోమ్లా, ప్రమెద్, నిరంజన్ రెడ్డి, మహేష్, వెంకటేష్, బాస్కర్, దశరథ్, భగవాన్, పాండ్య, నారాయణ, బీజేపీ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో ఘనంగా హన్మంతు చంద్రన్న వర్ధంతి


హనుమంతు చంద్రన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

దేవరకొండ, జనవరి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
దేవరకొండలో మాజీ సర్పంచ్ హన్మంతు చంద్రన్న వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ వెంకటేష్ గౌడ్ ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. చంద్రన్న చేసిన సేవలను కొనియాడారు. కోదండ రామాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, పున్న వెంకటేష్, ఎన్విటీ, వడ్త్యా రమేష్, భూదేవి సైదులు, తౌఫిక్, జయప్రకాష్, సర్వయ్య, రాఘవేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి బిల్డర్స్ అధినేత ఎర్రం విజయ్ కుమార్ ను సన్మానించిన పలబట్ల ఆనంద్


వాసవి బిల్డర్స్ అధినేత ఎర్రం విజయ్ కుమార్ ను సన్మానిస్తున్న దృశ్యం


**హైదరాబాద్, జనవరి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వాసవి బిల్డర్స్ అధినేత ఎర్రం విజయ్ కుమార్, యర్రం వనిత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా వారిని సత్కరించిన షాద్ నగర్ పట్టణానికి చెందిన విశిష్ట జ్యూవెలర్స్ అధినేత పల భట్ల ఆనంద్.. ఈ కార్యక్రమంలో కోల్పూరు రమేష్ ప్రెసిడెంట్ వాసవి సేవా కేంద్రం నాచం ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ తదితరులు దంపతులను సన్మానించి సత్కరించారు..

## రాజీవ్ గాంధీ అల్ ఇండియా అండర్ 19 టీ- 20 క్రికెట్ చాంపియన్ షిప్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, జనవరి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరబాద్ లోని ఎల్బీ స్టేడియం లో నిర్వహిస్తున్న 18 వ రాజీవ్ గాంధీ అల్ ఇండియా అండర్ 19 టీ- 20 క్రికెట్ చాంపియన్ షిప్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పాల్గొన్నారు. ఈ క్రీడ పోటీలను మాజీ ఎంపీ, ఏఐసీసీ సెక్రటరీ వి. హనుమంత్ రావు, ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు. ఈ క్రీడ పోటీల్లో శ్రీలంక,మలేషియా,దుబాయ్ తో పాటు 12 రాష్ట్రాల జట్టులు పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమం లో పిసిసి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి,ఎమ్మెల్సీ లు బాల్మూర్ వెంకట్,తీన్మార్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ బస్సులతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు


బస్సుల కోసం పడిగాపులు కాస్తున్న ప్రయాణికులు

**దేవరకొండ, జనవరి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేవరకొండ నుంచి హైదరాబాద్ కి 30 నిమిషాల పాటు బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. బస్సుల ఆలస్యానికి ఆర్టీసీ సిబ్బంది కనీస బాధ్యత వహించకపోవడంతో ప్రయాణికులు తీవ్ర నిరాశను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు ఘనంగా చేయాలి

-అధికారులకు జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి, జనవరి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జనవరి 26న ప్రభుత్వ పాలిటెక్నిక్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న గణతంత్ర వేడుకలను శుక్రవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డి.ఎస్పీ వేంకటేశ్వర రావు తో కలిసి స్థల పరిశీలన చేశారు కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చే అతిథులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలకు కూర్చోడానికి సరైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాత్కాలిక వైద్య శిబిరం, తాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. వేదిక ఏర్పాటు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం, పోలీస్ కవాతు, శకటాల ప్రదర్శన, జిల్లా అభివృద్ధి కార్యక్రమాల పై స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఏవో భాను ప్రకాష్, స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# గ్రామీణ వ్యవస్థలో ప్రజా పాలన సమస్యలు

– కటేపాక సురేష్



**మాడుగుల, జనవరి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్రం ముఖ్యంగా గ్రామీణ వ్యవస్థతో కూడుకొని ఉంది. ఇప్పటికీ 68% జనాభా గ్రామాల్లోనే ఉంది. ప్రభుత్వ పథకాల్లో లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలో జరగాల్సి ఉంటుంది. కానీ అధికార పార్టీ ఎమ్మెల్యే వర్గానికి చెందిన నాయకులు చెప్పిన పేర్లు, ఇచ్చిన లిస్టు గ్రామసభలో చదవడమే పంచాయతీ కార్యదర్శి పనిలా మారింది అని అందుగుల గ్రామస్థులు కటేపాక సురేష్ ధ్వజమెత్తారు. అందుగుల గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన 139 ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హత జాబితాతో పాటు మిగతా వారి పేర్లు కూడా తక్షణమే యాడ్ చేయాలని ఎమ్మెల్యే పై ఒత్తిడి తీసుకురావాలని కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. కటిక పేదలకు, ద్రవ్యబణ రేఖ లోపల ఉన్న ప్రజలకు, పట్టా భూములు లేని వారికి మొదటగా పథకాన్ని అమలు చేస్తామన్న కాంగ్రెస్ నాయకుల మాటలు ఎటుపోయాయి? స్లాబ్ ఇల్లులు పెట్టుకొని, ఒరిజినల్ పట్టా భూములు పెట్టుకొని ఎంతమంది తప్పుడు ఫోటోలు దిగారు అది కాంగ్రెస్ నాయకులకు తెలియదా? సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్య పరంగా వెనుకబడిన నిరుపేదలకు ముందుగా ప్రభుత్వ పథకాలు అందిస్తామని మాయమాటలు చెప్పి, పార్టీలకు అతీతంగా అని నామమాత్రపు కొందరి పేర్లు జాబితాలో చేర్చి, వాళ్లకు కావాల్సిన ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తల పేర్లు వచ్చేటట్టు చేసుకున్నారు. ఇప్పటికైనా నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు కేటాయించాలని కోరుకుంటున్నాను. లేదంటే జిల్లా కలెక్టర్ గారికి, రెవెన్యూ మినిస్టర్ గారికి ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాను. రాజ్యాంగంలోని ఆర్టికల్ 40 గ్రామపంచాయతీలకు అవసరమైన అధికారాలను, ప్రాధికారాలను ఇచ్చి అవి స్వయంపాలిత సంస్థలుగా పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ చెప్పారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పంచాయతీలకు సక్రమంగా ఎన్నికలు జరగకపోవడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయకపోవడం, అభివృద్ధి పథకాలు నిజమైన పేద ప్రజల దగ్గరకు చేరలేకపోవడం, పాలన వ్యవస్థలో విచ్చలవిడి అవినీతి, పర్యవేక్షణ కొరవడటం, అధికారులలో బాధ్యత రాహిత్యం కారణాలవల్ల గ్రామీణ వ్యవస్థ అభివృద్ధికి దూరంగానే ఉండిపోయింది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పలు అధ్యయనాలు, నివేదికలు, కమిటీలు సూచించిన సిఫార్సులు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేకపోయింది. అందుగుల గ్రామంలో పంచాయతీ సంస్థల ఆడిటింగ్ జరగాల్సి ఉందని, ప్రజాపాలన ప్రజల్ని దూరం చేసుకుంటుందని, ప్రజాపాలన ప్రజలతో వెట్టి చాకిరి చేయించడం మొదలుపెట్టిందని, ప్రజాపాలన చట్టబద్ధంగా పోతున్న ప్రజలపై తప్పుడు కేసులు పెట్టడం మొదలుపెట్టిందని, ప్రజాపాలన రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ్ లక్ష్మి వంటి అద్భుతమైన పథకాలు ప్రజలకు చేరకుండా చేస్తుందని, ప్రజాపాలన మర్డర్లకు రాజధానిగా మారుతుందని, ప్రజాపాలన గ్రామాల్లోని పేదలను వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అజ్ఞానం వైపు నడిపిస్తుందని, ప్రజాపాలన ప్రశ్నలను అడిగిన ప్రజలను ప్రలోభ పెట్టడం, గ్రామాల్లో బెదిరించడం, ఒత్తిడి చేయడం జరుగుతుందని, ప్రజాపాలన ప్రజల వాక్ స్వతంత్రము, భావ ప్రకటన స్వేచ్ఛ హరింపజేస్తుందని పేర్కొంటున్నాను అన్నారు. ప్రజాపాలన ఇప్పటికైనా పైన పేర్కొన్న వాటిని వదులుకొని తెలంగాణ సమాజానికి మంచి పరిపాలనతో ప్రజలకు దగ్గర కావాలని కోరుకుంటున్నాను అని కటేపాక సురేష్ అన్నారు.

# మొండిగౌరిల్లి లో ప్రజాపాలన గ్రామసభ విజయవంతం

నిరుపేద కుటుంబాల అందరికీ ప్రభుత్వ పథకాలన్నీ అందేలా కృషి
- గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి


గ్రామస్తుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

**యాచారం ,జనవరి 24 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబాల అందరికీ ప్రభుత్వ పరంగా అందిస్తున్న సంక్షేమ ఫలాలు అన్ని చేరవేస్తామని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి అగ్రికల్చర్ ఆఫీసర్ రవినాథ్ అన్నారు.శుక్రవారం రోజున మొండిగౌరెల్లి గ్రామపంచాయతీలో ప్రజా పాలన గ్రామసభను నిర్వహించారు .ఈ గ్రామ సభకు ముఖ్య అతిథులుగా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాల నిమిత్తం అనేక రకాల పథకాలను ప్రారంభించిందని,అట్టి పథకాల అమలు పరచడానికి ఈ ప్రజా పాలన గ్రామసభలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ గ్రామ సభల ద్వారా ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు. ఇల్లు. లేని ప్రతి ఒక్క నిరుపేదకు. ఇందిరమ్మ ఇల్లు. భూమిలేని నిరుపేద కూలీలకు ఇందిరమ్మ భరోసా. వ్యవసాయ రైతులందరికీ రైతు భరోసా. తదితర పథకాలను అందించనున్నామని ఆయన తెలిపారు. గ్రామంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు లేదనకుండా. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ సంక్షేమ ఫలాలను అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ఈ పథకాలు అమలు పరుస్తున్నామని అన్నారు. గ్రామంలో ఇంకా పథకాలు అందని. నిరుపేద కుటుంబీకులు అందరూ అర్జీ పెట్టుకోవాలని అర్జీ పెట్టుకున్న వారం రోజుల్లోనే ఈ సంక్షేమ ఫలాలు అన్ని ప్రభుత్వం ద్వారా అందిస్తామని ఆయన గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ కు సంబంధించిన సీనియర్ అసిస్టెంట్లు. బాలాజీ. పావన్. పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ. ఉపాదిహామీ అధికారులు. టి ఏ రాజు,ఎఫ్ ఏ. దేవేందర్,అంగన్వాడి టీచర్ మండల యాదమ్మ,ఐకెపి. జంగయ్య,మాజీ సర్పంచి బండిమీద కృష్ణ మాదిగ,ఉప సర్పంచ్ మేకలు యాదగిరి రెడ్డి,వార్డు సభ్యులు ఎట్టి లక్ష్మయ్య,అంజమ్మ,బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బడే కుమార్,సంఘం రవి,ఎడెల్లి యాదయ్య,గుర్రం రఘు మారెడ్డి,మర్పల్లి బాలరాజ్,తాండ్ర చిన్న,గుర్రం మల్లారెడ్డి,యారా చంద్రయ్య,ఎట్టి చిన్న నరసింహ,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 16వ వార్డులో క్రిస్టియన్ కాలనీ పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

– సిఎస్ఆర్ నిధుల ద్వారా కంప్యూటర్ వాటర్ ప్లాంట్ ను సమకూర్చిన ఐడిబిఐ బ్యాంక్ అధికారులు



నూతన వాటర్ ప్లాంట్ ను ఆవిష్కరిస్తున్న ఐడిబిఐ బ్యాంక్ అధికారులు

**షాద్ నగర్, జనవరి 34(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
16వ వార్డు క్రిస్టియన్ కాలనీలోని చిన్న కుంట ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ మరియు నూతన కంప్యూటర్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం ఐడీబీఐ బ్యాంకు సీఎస్సార్ నిధుల ద్వారా మేనేజర్ కవిత, ఆర్వో ప్రియాంక ఆధ్వర్యంలో జరిగింది. ఒగ్గు కిషోర్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మరియు నటరాజ్ మున్సిపల్ వైస్ చైర్మన్ చొరవతో ఈ ఏర్పాట్లు చేపట్టారు. గతంలో 'మన ఊరు మన బడి' కార్యక్రమంలో భాగంగా 16.85 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్ మరియు బెంచిలు నిర్మాణం చేపట్టారని గుర్తు చేసారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏంఈవో మనోహర్, ఐడీబీఐ రీజినల్ ఆఫీసర్ మరియు సిబ్బంది, స్కూల్ ప్రిన్సిపాల్ తులజారామ్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. బ్యాంకు సిబ్బందిని స్థానిక కౌన్సిలర్ మరియు వైస్ చైర్మన్ నటరాజ్, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ ఒగ్గు కిషోర్ శాలువాతో సన్మానించారు. క్రిస్టియన్ కాలనీకి ఇంత మంచి చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఏంఈఓ మరియు స్కూల్ సిబ్బంది కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సుబ్బారాయుడు ఫస్ట్ పంచ్ అదిరిపోయిందిగా!!



దొంగల నుంచి స్వాధీనం చేసుకున్న ఎర్ర దుంగలతో పోలీసులు

**తిరుపతి, జనవరి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తిరుపతి కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఎర్రచందనం నిరోధక టాస్క్ ఫోర్స్ ఎస్పీగా సుబ్బారాయుడు నియమితులు అయ్యారు. ఈ పోస్టు దాదాపుగా రాష్ట్ర స్థాయి పోస్టు కిందే లెక్క. ఎర్రచందనం అక్రమ తరలింపుపై ఎక్కడైనా ఈ టాస్క్ ఫోర్స్ దాడులు చేయవచ్చు. ఎర్రచందనాన్ని పట్టుకోవచ్చు. స్మగ్లర్లను అరెస్ట్ చేయవచ్చు. ఈ పోస్టులో అలా చేరారో, లేదో సుబ్బారాయుడు పంజా విసిరారు. పుష్ప సినిమాలో షెకావత్ మాదిరిగా%ౌ% మాటు వేసి మరీ కోట్ల రూపాయల విలువ చేసే ఎర్రచందనాన్ని పట్టేసుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రచందనాన్ని తరలిస్తున్న ఓ కంటైనర్ లారీతో పాటు ముగ్గురు అంతరాష్ట్ర స్మగ్లర్లను ఆయన పట్టేశారు. ఇటీవలి కాలంలో ఓ కంటైనర్ నిండా సరుకును పట్టుకోవడం ఇదే ప్రథమమని చెప్పాలి. సుబ్బారాయుడు అదిరేటి పంచ్ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే%ౌ%చిత్తూరు నగరంలో జిల్లా కలెక్టరేట్ నుంచి కొన్ని కిలో మీటర్ల దూరం వెళితే%ౌ% రాష్ట్ర సరిహద్దు దాటేసి తమిళనాడులో అడుగుపెట్టవచ్చు. అంతా అటవీ ప్రాంతమే. గుడిపాల మండలంలోని మూడు గ్రామాలు దాటితే అంతరాష్ట్ర సరిహద్దు వచ్చేస్తుంది. అక్కడికి సమీపంలో అటవీ దారి నుంచి వచ్చే రోడ్డును ప్రధాన రహదారిలో కలిపేందుకు ఓ అండర్ పాస్ ఉంది,. సుబ్బారాయుడు తన బృందంతో అక్కడే కూర్చున్నారు. అదే సమయంలో అటుగా మెయిన్ రోడ్డు ఎక్కుతున్న కంటెయినర్ ను తనిఖీ కోసం నిలపగా%ౌ% దానిని వదిలేసి స్మగ్లర్లు పరారయ్యేందుకు యత్నించారు. దీంతో అలర్ట్ అయిన సుబ్బారాయుడు బృందం.. వారిని పట్టేసి%ౌ% కంటెయినర్ ను ఓపెన్ చేయగా%ౌ% రూ.4.5 కోట్ల విలువ చేసే ఎర్రచందనం దుంగలు బయటపడ్డాయి. ఇంకేముంది%ౌ% కంటెయినర్ సహా ఎర్రచందనాన్ని గోడౌన్ కు తరలించిన సుబ్బారాయుడు టీం%ౌ% పట్టుబడ్డ స్మగ్లర్లను అంతరాష్ట్ర స్మగ్లర్లుగా గుర్తించి కటకటాల వెనక్కి పంపింది.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త


# శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మరియు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాలకు ఆహ్వాన పత్రిక అందజేత



గౌడ సంఘం నాయకుల నుంచి ఆహ్వాన పత్రిక అందుకుంటున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**ఆమనగల్లు, జనవరి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఈనెల 30, 31 తేదీలలో ఆమనగల్లు కాటమయ్య గుట్టపై జరిగే శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మరియు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాలకు ఆహ్వాన పత్రికను టాస్క్ ఫోర్స్ సీఈవో మరియు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కంఠమహేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మరియు కంఠమేశ్వర దేవాలయ చైర్మన్ చుక్కల్లాజి గౌడ్, దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు పల్లె నారాయణ గౌడ్, దూసకంటి యాదయ్య గౌడ్, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గంగా రవీందర్ గౌడ్, ఆమనగల్ మున్సిపాలిటీ గౌడ సంఘం అధ్యక్షుడు గజ్జ వెంకటయ్య గౌడ్, గౌరవాధ్యక్షురాలు గజ్జ యాదమ్మ, దేవాలయ కమిటీ ఆర్థిక కార్యదర్శి గజ్జ పెద్ద బాలకృష్ణ గౌడ్, ఆమనగల్లు మండల గౌడ సంఘం అధ్యక్షుడు చుక్క నిరంజన్ గౌడ్, ఆమనగల్లు మున్సిపాలిటీ గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గోదా సతీష్ గౌడ్, గజ నరసింహ గౌడ్, గుండ్రాతి నరేష్ గౌడ్, గజ్జ రాఘవేందర్ గౌడ్, గజ్జ కేశవులు గౌడ్, గజ్జ నిరంజన్, గజ్జ కుమార్ గౌడ్, ముకురాల శివ, గజ్జ అల్లాజి, పల్లె శ్రీధర్, గజ్జ మోహన్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 28వ తేదీ ఆకాశంలో అద్భుతం



**హైదరాబాద్, జనవరి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జనవరి, ఫిబ్రవరిలో శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్ ఒకే వరుసలో కనిపిస్తుంటాయి. ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి వాటితో పాటు బుధుడు కూడా వచ్చి చేరుతాడు. దీంతో 7 గ్రహాలు ఒకే సరళ రేఖపైకి వస్తాయి. యురేనస్, నెప్ట్యూన్లను బైనాక్యులర్స్/టెలిస్కోప్, మిగతా వాటిని సాధారణంగా కంటితో చూడొచ్చు. గ్రహాలు ఇలా ఒకే వరుసలో రావడం భూమిపై ప్రభావం చూపుతుందని కొందరు సైంటిస్టులు అంటుండగా మరికొందరు ఆ వార్తలను కొట్టిపారేస్తున్నారు.

## కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి జాలే బ్రదర్స్ భారీ విరాళం



ఆంజనేయ స్వామిని దర్శనం చేసుకుంటున్న జాలి బ్రదర్స్

**హైదారాబాద్, జనవరి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి జాలే బ్రదర్స్ నరసింహారెడ్డి మరియు తిలక్ రెడ్డి భగవంతుడికి మహోన్నత విరాళం అందించారు. గత ఐదేళ్ల క్రితం అంటే 29/10/2020 రోజున స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిను కలిసి పది లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారు. శుక్రవారం రోజు మరో పది లక్షల రూపాయలు విరాళంగా అందించారు. మొత్తం అక్షరాల ఇరవై లక్షల రూపాయలు కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి అందించిన జాలే బ్రదర్స్ వారి మహాదానం అన్నింటికన్నా గొప్పది అని భక్తులు పేర్కొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి

**- ఎమ్మెల్యే కసిరెడ్డి**



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, జనవరి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆరోగ్యశ్రీలో లేని వైద్య సేవల ఖర్చులు భరించలేని పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని స్థానిక కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం మంగళపల్లి గ్రామానికి చెందిన తిప్పిరెడ్డి అఖిల్ రెడ్డికి అరవై వేల రూపాయల చెక్కును మరియు వివిధ మండలాలకు చెందిన బాధితులకు స్థానిక శాసన సభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి తో పాటు ఆమనగల్లు మండల మాజి ఎంపీపీ జక్కు అనంత రెడ్డి, మాలేపల్లి మాజీ సర్పంచ్ రమణా రెడ్డి కలిసి సీఎం సహాయ నిధుల చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ, పేదలకు వరం సీఎం సహాయ నిధి అని, పేద ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.

## ప్రాధమిక సమాచారం మేరకు జాబితాను ప్రకటించడం జరుగుతుంది

**-అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మొహ్మద్ ఇమ్రాన్ బాబా**



**కల్వకుర్తి, జనవరి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండలాల వారీగా జరుగుతున్న గ్రామసభల్లో ప్రభుత్వం నుండి స్థానిక అధికారులకు అందిన ప్రాధమిక సమాచారం మేరకు జాబితాను ప్రకటించడం జరుగుతుందని కల్వకుర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మొహ్మద్ ఇమ్రాన్ బాబా తెలిపారు. కొన్ని సాంకేతిక కారణాల వలన ఈ జాబితాలో అనర్హులు ఎవరైనా ఉంటే వారిని తొలగించడం జరుగుతుందని, అలాగే అర్హులైన లబ్ధిదారులు ఇంకా మిగిలి ఉంటే వారు స్థానిక పంచాయతీ, మండల కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని, ఇది నిరంతర ప్రక్రియని తెలియజేశారు. ప్రతిపక్షాలు గ్రామాల్లో ఉనికి కోసం చేసే అనవసర రాద్ధాంతాలకు, బూటకపు మాటలకు, రాజకీయ హడావుడిలకు లొంగకుండా స్థానిక అధికారులు తెలియజేసిన సూచనల ప్రకారం నడుచుకొని ప్రభుత్వ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విన్నవించారు.

# ఆర్యవైశ్య సంఘం ఎన్నికల బరిలో బచ్చు రాములు




నామినేషన్ దాఖలు చేస్తున్న బచ్చు రాములు

**వనపర్తి, జనవరి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం కాలపరిమితి ముగిసిన అందులకు కొత్తగా నిర్వహించబోయే ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసినారు ఫిబ్రవరి 4 తారీఖు నిర్వహించబోయే ఎన్నికలకు నేడు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది ఈ సందర్భంగా బచ్చురాం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం బచ్చురాము మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాననిఅయన అన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా నామినేషన్ దాఖలు చేశారు.ఎన్నికల నిర్వహకులు పొట్టు యాదగిరి, మారం బాలీశ్వరయ్య ఇటుకూరి వీరయ్య లకు నామినేషన్ పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు.

# కేరళలోని మున్నార్ కోఆపరేటివ్ సర్వీస్ సొసైటీ పనితీరు అద్భుతం

**-డిసిసిబి ఆధ్వర్యంలో పాలకవర్గం విజ్ఞాన యాత్ర**




విజ్ఞాన యాత్రలో పాల్గొన్న డిసిసిబి బ్యాంక్ పాలకవర్గం

**ఆమనగల్లు,జనవరి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి ఏర్పాటుచేసిన విజ్ఞాన యాత్రలో భాగంగా పాలకవర్గం ఉమ్మడి జిల్లాలోని సింగల్ విండో చైర్మన్లు కేరళ రాష్ట్రంలోని పలు ప్రాథమిక సహకార సంఘాల పనితీరును పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కేరళలోని మున్నార్ కోఆపరేటివ్ సర్వీస్ సొసైటీ పనితీరును ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తాలు ఉమ్మడి పాలమూరు జిల్లా పిఎసిఎస్ చైర్మన్ ల ఫోరం అధ్యక్షులు పోతుల మధుసూదన్ రెడ్డి డిసిసిబి పాలకవర్గం పలు సహకార సంఘాల పనితీరును పరిశీలించారు. ఇందులో భాగంగా మున్నార్ కోఆపరేటివ్ సర్వీస్ సొసైటీ పనితీరు అద్భుతంగా ఉందని కితాబిచ్చారు. ఈ సొసైటీలో రైతులకు అత్యధికంగా రూ .73 కోట్ల రుణాలను అందజేశారు. అదేవిధంగా రూ. 75 కోట్ల (ఎఫ్టి) ఫిక్స్ డిపాజిట్ లను జమ చేశారని కార్మికులకు పర్సనల్ లోన్ సదుపాయం క్యాష్ క్రెడిట్ లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పాలసీ కూడా ఆర్బిఐ నిబంధన ప్రకారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి బ్యాంకులో... పిఎసిఎస్ సంఘాల పాలకుల ద్వారా చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సంఘాల లో ప్రధానంగా అల్లం, మిరియాలు, కొబ్బరి తదితర ఉపాధి అవకాశాలకు రైతుల పొలాన్ని మార్టిగేట్ చేసుకొని మార్కెట్ విలువలలో 40 శాతాన్ని రైతులకు ఓ డ్రాఫ్ట్ ద్వారా లేదా క్యాష్ క్రెడిట్ ద్వారా రైతులకు రుణాలు అందజేస్తున్నట్లు మున్నార్ కో-ఆపరేటివ్ సర్వీస్ సొసైటీ సీఈవో రాణి తెలిపారు. ఈ విజ్ఞాన యాత్రలో డిసిసిబి డైరెక్టర్లు చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్లు అశోక్ రెడ్డి తదితరు పాల్గొన్నారు.

# ప్రభుత్వము 6 గ్యారంటీలను అమలు చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి బాల నరసింహ**



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న సిపిఐ నాయకులు

**చారకొండ, జనవరి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చారకొండ మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం బస్టాండ్ కూడలిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాల నరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా, బాల నరసింహ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గం నుండి బర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు, సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పులిజాల పరుశు రాములు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, వంగూరు సిపిఐ మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి జిల్లా సీనియర్ నాయకులు తన్నీరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండలో ప్రజా పాలన గ్రామసభ విజయవంతం



గ్రామ సభలో పాల్గొన్న అధికారులు

**వెల్దండ, జనవరి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: వెల్దండ మండల కేంద్రంలో ఈరోజు గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభ నిర్వహించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ గ్రామసభలు ప్రజల వద్దకు సంక్షేమ ఫలాలు తీసుకెళ్లాలని లక్ష్యంగా నిర్వహించబడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాల అమలుకు గాను అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పథకాలు అమలు చేయడం జరుగుతుందని అధికారులు గ్రామసభల్లో వివరించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని, రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు.

భూమిలేని నిరుపేద రైతులకు 2023-2024 సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో దాదాపు 20 రోజులు పని చేసిన వారికి ఇందిరమ్మ రైతు భరోసా కింద సంవత్సరానికి ?12,000 ఇవ్వడం జరుగుతుందని, వ్యవసాయానికి ఆమోదయోగ్యమైన భూమికి రైతు భరోసా కింద సంవత్సరానికి ?12,000 ఇస్తామని అధికారులు వివరించారు. ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుందని, ఎలాంటి అపోహలకు గురి కాకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని గ్రామసభలో అధికారులు వివరించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలని ప్రణాళిక బద్ధంగా రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, డి ఎల్ పి ఓ నర్సిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ కాజ నిజాం అలీ, వెల్దండ మండల కార్యదర్శి గిరి, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, వెల్దండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా, కొయ్యల పుల్లయ్య, ఎర్ర శీను, మట్ట నాగ శేషు, మట్ట భరత్, మట్ట మల్లేష్, ఎండి రషీద్, తిరుపతి రెడ్డి, ఎండి హమీద్, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతం




**అచ్చంపేట, జనవరి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అచ్చంపేట మండల పరిధిలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో ఇటీవల జరిగిన బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, పాలక సభ్యులను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శుక్రవారం అభినందించారు. పాలకవర్గం చైర్మన్ మాధవరెడ్డి తో పాటు సభ్యులు పవన్ తదితరులను శాలువా కప్పి ఎమ్మెల్యే అభినందించారు. బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారని ఎమ్మెల్యే తెలిపారు.

## శ్రీ బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత



**తలకొండపల్లి, జనవరి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో జరిగే శ్రీ శ్రీ శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు మహబూబ్నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డిని నాగర్ కర్నూల్ క్యాంప్ కార్యాలయంలో కలసి ఆహ్వాన పత్రికను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జి శ్రీనివాసమూర్తి, ఆమనగల్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, నాయకులు బి నర్సింలు, ఏ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ లో మహిళ అదృశ్యం



**మహబూబ్నగర్, జనవరి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఓ వివాహిత మహిళ ఆదృశ్యమైన ఘటన మహబూబ్నగర్ జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం, వేములవాడ మండలం కోనగట్టుపల్లి గ్రామానికి చెందిన రావుల చెన్నమ్మ (30) ఈనెల 17న పనికి వెళ్తానని ఇంట్లో చెప్పి వెళ్లింది. అప్పటి నుండి ఇంటికి తిరిగి రాలేదు. చుట్టుపక్కల బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ దొరకలేదు. బాధితురాలు తల్లి జంగమ్మ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన పోతుగంటి అశోక్



ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంతో పోతుగంటి అశోక్

**కొత్తూరు, జనవరి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కొత్తూరు మండల పరిధిలోని జెపి దర్గా ను శుక్రవారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం సందర్శించారు. ఈ సందర్భంగా, కడ్తాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోతుగంటి అశోక్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షుడు జగన్, మహేశ్వరం ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షుడు నరసింహ, శీను రాజు సాయిలు, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు మరియు వివిధ మండలాలకు చెందిన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## లోన్‌యాప్‌ల వలలో యువత పడవద్దు

### అప్రమత్తంగా ఉండాలన్న పోలీసులు




హైదరాబాద్,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
లోన్ యాప్‌ల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు(సూచించారు. లోన్ యాప్‌లో రుణాలు తీసుకొని వారి నుంచి వచ్చే వత్తిడితో డబ్బులు తిరిగి చెల్లించే పరిస్థితి లేక ఆత్మహత్య చేసుకున్న బాలానగర్ వినాయకనగర్‌కు చెందిన తరుణ్‌రెడ్డి కేసుపై విచారణ చేస్తున్నామని అన్నారు. ఈ ఘటనతో మేల్కొని ప్రజలు లోన్ యాప్‌లను ఆశ్రయించొద్దని హెచ్చరించారు. ప్రస్తుతంలో లెక్కకు మించిన కొన్ని సంస్థలు రుణాలు ఇస్తామ ని ఫోన్లు చేస్తూ ఆశచూపిస్తున్నారని, వారి ఉచ్చులో చిక్కుకున్నాక డబ్బులు ఇచ్చినట్టే ఇచ్చి పూర్తి డేటాను సంపాదించి రుణం ఇచ్చిన వారికి నరకం చూపిస్తున్నారని వివరించారు. ఫోన్లలో మనకు తెలియకుండా కొన్ని మెస్సేజ్‌లు, యాప్‌లు వస్తున్నాయని, వాటిని ఓపెన్ చేసిన మొత్తం డేటాను హ్యాక్ చేస్తున్నారని తెలిపారు. పిల్లలకు ఆండ్రాయిడ్ ఫోన్లు కొనిస్తే తప్పులేదు.. కానీ వారు ఏం చేస్తున్నారు.. ఫోన్‌లో ఏం చూస్తున్నారు.. సోషల్ మీడియాలో వచ్చే పోస్టింగ్‌లు, యాప్‌లపై తల్లీ తండ్రులు నిఘా పెట్టాలన్నారు. యాప్‌ల ద్వార డబ్బు పోయి న, హాకర్ల నుంచి లోన్ యాప్ నిర్వాహకుల నుంచి ఒత్తిళ్లు బెదిరింపులు వస్తే వెంటనే తమను ఆశ్రయించాలని సూచించారు.

## మంత్రి ఉత్తమ్‌కుమార్ కాన్వాయ్‌కు ప్రమాదం




హైదరాబాద్,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ కాన్వాయ్‌కు శుక్రవారం ప్రమాదం జరిగింది. హుజూర్‌నగర్ నుంచి జాన్‌పహాడ్ ఉర్సు ఉత్సవాలకు వెళ్తుండగా.. సూర్యాపేట మండల కేంద్రమైన గరిడేపల్లిలో కాన్వాయ్‌ని ఒక్కసారిగా ఆపడంతో వెనక నుంచి వస్తున్న వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. 8 కార్ల ముందు భాగాలు ధ్వంసమయ్యాయి. మంత్రి ఉత్తమ్‌కు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో భద్రతా సిబ్బంది, నేతలు, కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనతో కొంతసేపు ఆందోళన నెలకొంది.

## కడ్తాల్ లో జాతీయ బాలికల దినోత్సవం



జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న బాలికలు

కడ్తాల్, జనవరి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
కడ్తాల్ మండల పరిధిలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కడ్తాల మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజంలో ఉన్న లింగ అసమానతలను రూపుమాపే సంకల్పంతో ఈ బాలికల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. అమ్మాయిలకు విద్యతో పాటు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఈ బాలికల దినోత్సవం బోధపడుతుందని, ఆడపిల్ల ఇంటికి దీపమని (ఉదాహరణకు ఓ ఝూన్సీ లక్ష్మీబాయి, ఓ రుద్రమదేవి) బాలికల పట్ల ప్రేమానురాగాలు చూపించాలని అన్నారు. జనవరి 24, 1996లో దేశంలో తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీని గుర్తు చేస్తూ, 2008లో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం ఈరోజును జాతీయ బాలికల దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. బాలికల విద్య, ఆరోగ్యం, భద్రతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, బాలికలు అందరు ఉన్నత శిఖరాలు అవరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసీసీ ప్రధాన కార్యదర్శి బిఖ్య నాయక్, సింగల్ విండో డైరెక్టర్ చేకూరి వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజ్, టౌన్ వర్కింగ్ అధ్యక్షులు రామచంద్రనాయక్, జాంగిర్ అలీ ప్రభు, యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, మండల అధ్యక్షులు బోసు రవి, టౌన్ అధ్యక్షులు బాలు కిరణ్, నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్, కర్రోల రమేష్, వెంకటేష్, మహేష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక పర్యాటకంగా భారత్

### -మహాకుంభమేళాపై విదేశీయుల ఆసక్తి
### -భారీగా తరలి రావడంతో పెరిగిన ఆదాయం



ప్రయాగ్‌రాజ్,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
144 ఏళ్ల తర్వాత ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభ మేళాకు ప్రపంచ నలుమూలల నుంచి పర్యాటకులు తరలివస్తున్నారు. దీంతో విదేశీ టూరిజంలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. ముఖ్యంగా బారత్ లో జరిగే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అమెరికా, యూకే వంటి దేశాల నుంచి పర్యాటకులు పోటెత్తుతున్నారు. దీంతో భారత్ ఆధ్యాత్మిక పర్యాటకానికి కేంద్రంగా మారుతుందన్న సూచనలు కనిపిస్తున్నాయి..ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహ కుంభమేళకు దేశంలోనే కాకుండా ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దేశంలోని మతపరమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు యేటా మిలియన్ల మంది పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచ దేశాల నుంచి దేశంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాకు తరలి వస్తున్న పర్యాటకుల్లో 21.4 శాతం పెరుగుదల కనిపిస్తుంది. ప్రముఖ వీసా ప్రాసెసింగ్ ప్లాట్‌ఫాం అట్లీస్ నివేదికల ప్రకారం.. దాదాపు 48 శాతం ఆధ్యాత్మిక ప్రయాణ వీసా అప్లికేషన్లు మహా కుంభ్ వంటి పెద్ద ఈవెంట్‌లు, తీర్థయాత్రలకు లింక్ చేసినట్లు వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న మహా కుంభమేళా.. ప్రపంచంలోని అతిపెద్ద మతపరమైన కార్యక్రమాల్లో ఒకటి. 42 మిలియన్ల మంది యాత్రికులు కుంభ్ మేళాకు వస్తారని అంచనా. 144 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ కార్యక్రమం దేశీయ, అంతర్జాతీయ సందర్శకులకు, భక్తులకు బాగా కనెక్ట్ అయ్యింది. దీంతో జా, జఐ వంటి దేశాల నుంచి కూడా ఆధ్యాత్మిక పర్యాటకుల సంఖ్య కూడా ఎన్నో రెట్లు పెరిగింది. వీరిలో మంది ప్రామాణికమైన, జీవితాన్ని మార్చే అనుభవాల కోసం అన్వేషిస్తున్నారు. సహస్రాబ్ది ఆధ్యాత్మిక యాత్రికులలో 66? మంది మహిళలు ఈ మార్పుకు నాయకత్వం వహిస్తున్నారు. సాంప్రదాయ పర్యాటక కార్యకలాపాల కంటే ఆధ్యాత్మిక, అర్ధవంతమైన ఈవెంట్ల కోసం ఎక్కువ మంది యువత సెలవులను కేటాయిస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకంలో కనిపించిన ఈ కొత్త ట్రెండ్.. గ్రూప్ ట్రావెల్ పట్ల ఆసక్తిని పెంచుతోంది. సమూహ ఆధ్యాత్మిక అనుభవాల కోసం ఇన్‌బౌండ్ ప్రయాణం కోసం ఏకంగా అప్లికేషన్లు 35 శాతం పెరిగాయట. గ్రూప్ టూరిజంలో భాగంగా పర్యాటకులు పవిత్ర ప్రదేశాలను సందర్శించినప్పుడు.. అక్కడి ఆచారాలలో పాల్గొనేందుకు అసక్తి చూసుతున్నారు. ముఖ్యంగా భారత్ ఆధ్యాత్మిక పర్యాటకం గత కొన్నేళ్లుగా బాగా పుంజుకుంది. వారణాసి, రిషికేశ్ వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు ఈ జాబితాలో ముందున్నాయి. ఇక్కడకు ప్రతి యేట మిలియన్ల మంది విదేశీ పర్యాటకులు వస్తుంటారు. గంగానది పక్కన ధ్యానం చేయడానికి, సాయంత్రం హారతి చూడటానికి అమితాసక్తి కనబరుస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధికి అధికారులు కూడా తీర్థయాత్రల చుట్టూ ఉన్న మౌలిక సదుపాయాలు, వసతిని అప్‌గ్రేడ్ చేశారు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆధ్యాత్మిక అన్వేషకులను స్వాగతించడానికి, మరిన్ని అనుభూతులను అందించడానికి భారత ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది. మహా కుంభ్ వంటి అరుదైన కార్యక్రమాలకు రికార్డు స్థాయిలో పర్యాటకులను ఆకర్షించడం, దాని ఆధ్యాత్మిక వారసత్వంపై పెరుగుతున్న ప్రపంచ ఆసక్తి వల్ల.. భారత్ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మారనుంది.

# పసిడి ధరలు మరింత పైపైకి

### -83వేలు దాటిన పదిగ్రాముల బంగారం ధర



న్యూఢిల్లీ,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
బంగారం ధర మరోమారు అందనంతంగా అమాంతంగా మరింత పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో దీనికి భారీగా డిమాండ్ ఏర్పడింది. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల పసిడి ధర రూ.83 వేలు దాటింది. ఈ మార్కు దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. 99.9 స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల పసిడి రూ.200 పెరిగి రూ.83,100కి చేరుకున్నట్లు ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం కూడా రూ.200 పెరిగి రూ.82,700కి చేరినట్లు అసోసియేషన్ పేర్కొంది. అటు వెండి సైతం కిలోకు రూ.500 మేర పెరిగింది. క్రితం ట్రేడింగ్‌లో రూ.93,500గా ఉన్న వెండి కిలో తాజాగా రూ.94 వేల మార్కుకు చేరుకుంది. అంతర్జాతీయ విపణిలో బంగారం ఔన్సు 2780 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 31.32 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో ఎలా వ్యవహరిస్తారనే అంశంపై ఇంకా అనిశ్చితి కొనసాగుతోంది. ఎన్నికల వేళ ప్రపంచ ఆర్థికంపై ప్రభావం చూపేలా వ్యాఖ్యలు చేసిన ట్రంప్.. ఇతర అంశాల్లోనూ ముున్ముందు ఎలా వ్యవహరిస్తారనే దానిపైనా ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సురక్షిత పెట్టుబడి సాధనంగా పసిడిని భావిస్తుండడంతో దీనికి డిమాండ్ పెరుగుతోందని యాక్సిస్ సెక్యూరిటీస్‌లో రీసెర్చ్ అనలిస్ట్ దేవేయ గగలానీ అభిప్రాయపడ్డారు. కేంద్రం ప్రవేశపెట్టనున్న బడ్జెట్, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకునే నిర్ణయాలు ముున్ముందు బులియన్ మార్కెట్లో బంగారం ధర గమనాన్ని నిర్దేశించనున్నాయని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన అనలిస్ట్ జతిన్ త్రివేది పేర్కొన్నారు.

## మేడ్చల్ జిల్లాలో దారుణం

### యువతి హత్య...పెట్రోల్ పోసి తగులబెట్టిన దుండగులు



మేడ్చెల్,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
మేడ్చల్ జిల్లాలో దారుణం జరిగింది. 25 ఏళ్ల యువతిని బండరాళ్లతో కొట్టి కిరాతకంగా హత్య చేశారు గుర్తు తెలియని దుండగులు. యువతిని హత్య చేసిన అనంతరం మృతదేహాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టారు నిందితులు. మేడ్చల్ జిల్లాలోని మునీరాబాద్?లో ఈ ఘటన జరిగింది. స్థానికులు ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. యువతి హత్యపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతురాలు ఎవరు..? ఇక్కడకి ఎలా వచ్చింది..? ఎవరితో వచ్చింది..? అన్న విషయాలపై ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ పుటేజీని పరిశీలిస్తున్నారు. అలాగే.. మేడ్చల్ జిల్లాలో నమోదైన మిస్సింగ్ కేసుల వివరాలు ఆరా తీస్తున్నారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల రాష్ట్ర రాజధాని హైరదాబాద్?లో చోటు చేసుకుంటున్న వరుస హత్యలు నగరవాసులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. రెండు వారాల క్రితం నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మణికొండ మున్సిపాలిటీ పుప్పాల్ గూడ అనంత పద్మనాభ స్వామి దేవాలయం గుట్టపై జరిగిన డబుల్ మర్డర్ సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటన మురుకవముందే.. తాజాగా మీర్?పేట్లో ఒళ్లు గగుర్పొడిచే హత్య జరిగింది. అనుమానంతో ఓ మాజీ ఆర్మీ జవాన్ భార్యను అత్యంత కిరాతకంగా హతమార్చాడు. చంపిన అనంతరం మృతదేహాన్ని ముక్కలు ముక్కలు చేసి ప్రెజర్ కుక్కర్ లో ఉడకబెట్టాడు. అనంతరం ఆ శరీర భాగాలను ఎండబెట్టి పొడిగా మార్చి దగ్గర్లోని చెరువులో పడేశాడు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతుండగానే.. తాజాగా మేడ్చల్?లో యువతి దారుణ హత్యకు గురి కావడం గమనార్హం.

## అమెరికా స్కూలులో కాల్పులు..

### -విద్యార్థినిని కాల్చి చంపి తను కూడా



వాషింగ్టన్(నీలగిరి ఎక్స్ ప్రెస్)
అమెరికాలోని ఓ స్కూలులో టీనేజర్ కాల్పులు జరిపాడు. గన్ తో స్కూలుకు వచ్చిన విద్యార్థి నేరుగా క్యాంటీన్ కు వెళ్లి ఓ విద్యార్థినిని కాల్చి చంపాడు. ఆపై తనను తాను కాల్చుకుని చనిపోయాడు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో నాష్ విల్ లోని అంటియోక్ హైస్కూలులో చోటుచేసుకుందీ దారుణం. దీనిపై మెట్రో పోలీసు అధికార ప్రతినిధి డాన్ ఆరోన్ మీడియాతో మాట్లాడుతూ.. అంటియోక్ హైస్కూలులో ఓ విద్యార్థి (17) గన్ తో కాల్పులు జరిపాడని చెప్పారు. స్కూలు క్యాంటీన్ లో చోటుచేసుకున్న ఈ ఘటనలో జోస్లిన్ కొరియా ఎస్కలాంటే అనే పదహారేళ్ల విద్యార్థిని మరణించిందన్నారు. ఆపై నిందితుడు కూడా అదే గన్ తో కాల్చుకుని చనిపోయాడని వివరించారు. ఈ కాల్పులకు కారణాలు ఇంకా తెలియరాలేదని, దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. నిందితుడు జోస్లిన్ ను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపాడా? లేదా? అనేది విచారణలో తేలుతుందని అన్నారు. కాల్పుల ఘటనలో మరో విద్యార్థికి బుల్లెట్ గాయాలయ్యాయని, బాధితుడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు.




# కాంచన 4లో ఆ ఇద్దరు హీరోయిన్లకు ఛాన్స్

హార్రర్ కామెడీ జోనర్ సినిమాలకు దక్షిణాదితోపాటు ఉత్తరాది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ప్రాంఛైజీ కాంచన. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాఘవా లారెన్స్ కాంపౌండ్ నుంచి ఈ ప్రాంఛైజీలో ఇప్పటికే మూడు పార్టులు రాగా.. ఇప్పుడిక కాంచన 4 టైం కూడా వచ్చేసింది. ఈ చిత్రంలో పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయని తెలిసిందే. అంతేకాదు బీటౌన్ డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుందని మరో అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ విషయాన్ని నిర్మాత మనీశ్ షా ప్రకటించాడు. ఈ చిత్రాన్ని గోల్డ్ మైన్ ఫిలిమ్స్ తెరకెక్కించనుంది. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను ఫైనల్ చేయాల్సి ఉందని ఇప్పటికే ఓ చిట్‌చాట్‌లో చెప్పాడు మనీశ్ షా. కాంచన 4 జనవరి లేదా ఫిబ్రవరి 2025లో సెట్స్‌పైకి వెళ్లనుందని.. హిందీ, తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో తెరకెక్కించబోతున్నామని చెప్పారు. ఈ మూవీ రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. కాంచన 4 గురువారం ప్రారంభమైంది. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత డిజిటల్ విడుదల అవుతుందని మనీష్ షా స్పష్టం చేశారు. హిందీ వెర్షన్ కూడా జాతీయ స్థాయిలో విడుదలవుతుందన్నారు మనీశ్ షా. కాంచన సిరీస్‌కు హిందీలో కూడా మంచి క్రేజ్ ఉంది.




# షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ది ఫ్యామిలీ మ్యాన్-3

ఓటీటీ ప్రియులకు పరిచయం అక్కర్లేని వెబ్ సిరీస్‌లలో 'ది ఫ్యామిలీ మ్యాన్' ఒకటి. మనోజ్ బాజ్‌పాయ్, ప్రియమణి లీడ్ రోల్‌లో నటించిన ఈ సిరీస్ రెండు భాగాలుగా వచ్చి అమెజాన్ ప్రైమ్‌లో రికార్డులు నమోదు చేసింది. స్పై, థ్రిల్లర్‌గా వచ్చిన ఈ సిరీస్‌ను దర్శకద్వయం రాజ్ డీకే తెరకెక్కించారు. ఈ వెబ్ సిరీస్ షూటింగ్ గత ఏడాది మేలో ప్రారంభమైన విషయం తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ షూటింగ్ కంప్లీట్ చేసుకున్నట్లు రాజ్ డీకే ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ మ్యాన్ టీమ్‌తో దిగిన ఫొటోలను పంచుకున్నారు. ఈ ఫొటోలలో సమంత కూడా ఉండడం విశేషం. ఫస్ట్ సీజన్ టెర్రరిజం బ్యాక్‌డ్రాప్‌లో రాగా.. సెకండ్ సీజన్ శ్రీలంక రెబల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చి హిట్ అందుకుంది. ఇక సెకండ్ సీజన్‌లో సమంత లీడ్ రోల్‌లో నటించడం విశేషం. అయితే 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' ఎక్కడైతే పూర్తైందో అక్కడి నుంచే 'ది ఫ్యామిలీ మ్యాన్ 3' మొదలవుతుందని మేకర్స్ తెలిపారు. సీజన్ 3 ఎక్కువగా నార్త్ ఈస్ట్ ఇండియాలో బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు ప్రకటించింది. శ్రీకాంత్ తివారీ (మనోజ్ బాజ్‌పాయ్) పిల్లలు పెద్దవాళ్లు అవుతారు. ఆయనకు వయసు పెరిగినా సవాళ్లు వెంటాడుతూనే ఉంటాయి. అయితే ఈ సవాళ్లను శ్రీకాంత్ ఎలా ఎదుర్కొన్నాడనేది తెలియాలంటే సీజన్ 3 వచ్చేవరకు ఆగాల్సిందే.

# ప్రతిదాన్ని చివరిగా భావించే దశలో ఉన్నా



తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. ఇప్పుడు మళ్లీ చాలా కాలం తర్వాత బిజీగా మారిపోయారు. వరుస ఈవెంట్స్‌లో పాల్గొంటూ అభిమానులను అలరిస్తున్నారు. అయితే, జీవితంలో ప్రతి దాన్ని చివరిదిగా భావించే దశలో తాను ఉన్నానని సామ్ తాజాగా తెలిపారు. ఈ మేరకు ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. సాధారణంగా ఉండే సినిమాలను ఎన్నో అంగీకరించొచ్చన్నారు. తాను మాత్రం కచ్చితంగా ప్రేక్షకులపై ప్రభావాన్ని చూపే వాటినే ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిపారు. వంద శాతం నమ్మితేనే ఆ పాత్రలను చేస్తానని, లేకపోతే చేయలేనని తెలిపారు. సవాలుగా అనిపించే పాత్రలనే ఎంపిక చేసుకుంటున్నట్లు వెల్లడించారు. రాజ్ అండ్ డీకే ఎక్కువగా సవాలుగా అనిపించే పాత్రలనే రూపొందిస్తున్నారని.. వారితో వర్క్ చేయడం తనకు ఎంతో సంతృప్తిగా ఉంటుందని సామ్ చెప్పుకొచ్చారు. గొప్ప సినిమాలో నటించాననే ఫీల్ రాకపోతే వర్క్ చేయలేనని సామ్ వివరించారు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ Rakt Brahmand వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.

# ఏదీ రాసుకుంటారో రాసుకోండి

బాలీవుడ్ నటి, సైఫ్ అలీ ఖాన్ కూతురు సారా అలీ ఖాన్ ఎప్పుడు హాట్ టాపిక్ గా నిలుస్తుంటుంది. ఆమె నటన పరంగా పర్వాలేదు. సోషల్ లైఫ్ లో మాత్రం అల్వేస్ ట్రెండింగ్. ఆమె జెన్ జీ నటి. ఆమె బిహేవియర్ కూడా అలాగే ఉంటుంది. పార్టీస్, ఫ్రెండ్స్, ట్రిప్స్, యాక్సెంట్ అని డిఫరెంటే. అయితే ఆమె ట్రిప్స్ కు రెగ్యులర్ వెళ్లే విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆమె డేటింగ్ లైఫ్ పై అనేక వార్తలు ప్రచారం అవుతుంటాయి.

మరి తాజాగా ఓ ఆసక్తికర ఘటన జరిగింది. అదేంటంటే..సారా అలీ ఖాన్ ఎంత పెద్ద మహాశివుడి భక్తురాలో ఆమె ఫాలోయర్స్ కి బాగా తెలుసు. ఆమె తరుచుగా కేదార్నాథ్ ఆలయాన్ని సందర్శించే విషయం తెలిసిందే. ఇటీవలే ఏపీలోని శ్రీశైల మల్లిఖార్జున స్వామిని కూడా దర్శించుకున్నారు. ఇదంతా పక్కనా పెడితే.. ఆమె యాక్టర్ అరుణ్ బజ్వా ప్రతాప్ తో కేదార్నాథ్ వెళ్లిన ఫోటోలు ఇంటర్నెట్ లో సంచలనం సృష్టించాయి. వీళ్లిద్దరు స్నేహితులు మాత్రమే కాదు డేటింగ్ లో ఉన్నారని గుసగుసలు వినిపించాయి. ఇది ఇలా ఉండగానే రాజస్థాన్ లో వీరిద్దరూ ఒకే ప్రదేశంలోని ఫోటోలని వేరువేరుగా షేర్ చేశారు. దీంతో ఈ వార్తలకు మరింత ఊపు వచ్చింది. ఈ నేపథ్యంలోనే అర్జున్ బజ్వా మరింతా ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం వైరల్ గా మారింది. ఆయన ఏమన్నారంటే. రీసెంట్ గా బజ్వా, సారాల రిలేషన్షిప్ గురించి అనేక వార్తలు ప్రచారం అవుతున్నాయి. దీనిపై బజ్వా స్పందిస్తూ..”ఎవరు ఏది రాయాలి అనుకుంటే అది రాస్తారు. అది వారి డ్యూటీ. ఎవరు చేయాల్సిన పనిపై వారు దృష్టి సారించడం మంచిదే. నేను కూడా నేను చేయాల్సిన పనిపై దృష్టి సారిస్తున్న” అన్నారు. దీంతో కొందరు ఆ జంటకు ప్రైవసీ ఇవ్వాలని అభిప్రాయాలూ వ్యక్తం చేస్తుంటే. మరికొందరు ఆయన వార్తలను ఖండించలేదు కాబట్టి.. వాళ్లిదరు డేటింగ్ లో ఉన్నా వార్తలు నిజమే అంటూ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

